3 లో..



## మోటకొండూరులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 8 మార్చి 2026 పేజీలు : 14






## తొగర్రాయిలో స్వర్ణభారతి ట్రస్ట్ మెగా హెల్త్ క్యాంప్

### 400 మందికి ఉచిత వైద్యం

కోదాడ రూరల్. మార్చి 7 ( ప్రజాజ్యోతి ):

పేద ప్రజల ఆరోగ్యంపై స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చూపుతున్న శ్రద్ధాసక్తులు ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ కొనియాడారు. శనివారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, యశోద హాస్పిటల్స్ మరియు జంపాల...మిగతా 3లో

# డిండికి మళ్లీ అన్యాయం

నీటి సరఫరాలో వివక్షత ఆపాలి

ఏదుల నుంచి డిండి కి.. వట్టెంకు

436 ఎత్తు నుంచి నీరు రావాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్

డిండి కి అన్యాయం జరగదు

436 నుంచి నీళ్లు తెస్తా..

మంత్రి వెంకట్ రెడ్డి హామీ

### కదిలించిన "ప్రజాజ్యోతి" కథనాలు




2 లో..

# మహిళా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు




నల్గొండ మార్చి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి) : మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టి ఎన్ జి ఓ భవన్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దశాబ్ద కాలంలో మహిళల్లో ఎంతో మార్పు వచ్చిందని, సాంకేతికత, నైపుణ్యాల అభివృద్ధితో మహిళలు ఎంతో ప్రగతి సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల సంక్షేమం, అభివృద్ధి కి అనేక పథకాల అమలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని మరింత వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సుధా మూర్తి లాంటి మహిళ మూర్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




మహిళలు సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టి ఎన్ జి ఓ భవన్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

# డిండికి మళ్ళీ అన్యాయం



ప్రజాజ్యోతి
06 Feb 2026 - Page 1
ప్రజాజ్యోతి
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
హాలియాలో 'హస్తం' జోరు
మునుగోడు, దేవరకొండ ప్రజల
ఆశలు గల్లంతు..


ప్రజాజ్యోతి
06 Feb 2026 - Page 2
శుక్రవారం 06 ఫిబ్రవరి 2026
మునుగోడు, దేవరకొండ
ప్రజల ఆశలు గల్లంతు..


## నీటి సరఫరాలో వివక్షత ఆపాలి
## ఏదుల నుంచి డిండి కి.. వట్టెంకు 436 ఎత్తు నుంచి నీరు రావాలి
## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్
## డిండి కి అన్యాయం జరగదు
## 436 నుంచి నీళ్లు తెస్తా.. మంత్రి వెంకట్ రెడ్డి హామీ
## కదిలించిన "ప్రజాజ్యోతి" కథనాలు

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 07, (ప్రజాజ్యోతి) : ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువకు నీళ్ల తరలింపులో జరగబోతున్న వివక్షతను ప్రజాజ్యోతి పత్రిక లో వచ్చిన వరుస కథనాలకు స్పందన లభించింది. మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు గత ఏడు దశాబ్దాలుగా జరుగుతున్న నీటి అన్యాయాలపై, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి నేటి తరలింపులో జరగబోయే మోసాలపై ప్రజాజ్యోతి పత్రిక ముందుగానే పసిగట్టి వరుస కథనాలను ప్రచురించింది. దీనితో డిండి రిజర్వాయర్ కు జరుగుతున్న అన్యాయాలను మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పసిగట్టారు. దీనితో శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక సమావేశంలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముందు ప్రస్తావించారు. ఏదుల రిజర్వాయర్ వద్ద వట్టెం ప్రాజెక్టుకు 436 మీటర్ల ఎత్తు నుంచి డిండి కాల్వకు 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకుపోవాలని ఈఎన్సి నిర్ణయించడం పట్ల తీవ్రంగా ఆక్షేపించారు. ఈ ద్వంద ప్రమాణాల వల్ల దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. అసలే కరువు కాటకాలతో విలవిలలాడుతున్న దేవరకొండ మునుగోడు నియోజకవర్గాల ప్రజలకు ఈఎంసి నిర్ణయం గొడ్డలి పెట్టు లాంటిదని విమర్శించారు. ఏదుల రిజర్వాయర్ వద్ద రెండు వైపులా 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిండి రిజర్వాయర్ కు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాజ్యోతి పత్రిక కథనాలతో ఏదుల రిజర్వాయర్ వద్ద జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావడం హర్షనీయమని రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.


ప్రజాజ్యోతి
07 Feb 2026 - Page 1
కాంగ్రెస్ అభ్యర్థుల వెంట గడపగడపకు ప్రచారం నిర్వహించారు.
దేవుడు పరమిచ్చినా..
కరుణించని పూజారులు
ఎద్దుల రిజర్వాయర్ నుంచి 437 మీటర్లకు సీఎం రేవంత్ ఓకే...
మహబూబ్నగర్ ఇంజనీరింగ్ అధికారుల మోకాలడ్డు
6 వేల క్యూసెక్కులకు బదులు డిండి లిఫ్ట్ కు 1500 క్యూసెక్కులే గతి...
మళ్లీ మొదటికొచ్చిన మునుగోడు దేవరకొండ ప్రజల బాధలు


ప్రజాజ్యోతి
07 Feb 2026 - Page 2
శనివారం 07 ఫిబ్రవరి 2026
దేవుడు పరమిచ్చినా..
కరుణించని పూజారులు


ప్రజాజ్యోతి
09 Feb 2026 - Page 1
ప్రజాజ్యోతి
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 09 ఫిబ్రవరి 2026 పేజీలు : 14
కృష్ణ నీరు రాదు..
ఫ్లోరిన్ పోదు..
కరువు తీరదు
దశాబ్దాలుగా మారని మును"గోడు" దుస్థితి
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3477 గ్రామాలలో ఫ్లోరిన్ పీడన
నాలుగు దశాబ్దాలుగా నానుతున్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్
చర్లగూడెం ప్రాజెక్టుకు కెసిఆర్ శంకుస్థాపన చేసి 11 ఏళ్లు


ప్రజాజ్యోతి
09 Feb 2026 - Page 2
సోమవారం 09 ఫిబ్రవరి 2026
కృష్ణ నీరు రాదు.. ఫ్లోరిన్ పోదు..కరువు తీరదు

# ఎమ్మెల్యే, స్పీకర్‌ను కలిసిన కౌన్సిలర్ రాధికా రమేష్



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీలోని 13వ వార్డు కౌన్సిలర్ సురేపల్లి రాధికా రమేష్ శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డును వారికి అందజేశారు. అనంతరం 13వ వార్డు అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు మంజూరు చేయాలని వారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తొగర్రాయిలో స్వర్ణభారతి ట్రస్ట్ మెగా హెల్త్ క్యాంప్

## 400 మందికి ఉచిత వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయలేని స్థితిలో ఉన్న గ్రామీణులకు ఈ ఉచిత శిబిరం ఎంతో మేలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. యశోద హాస్పిటల్ నిపుణులైన వైద్యులు రోగులకు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, అవసరమైన వారికి ఈసీజీ, 2డీ ఎకో, మరియు థైరాయిడ్ వంటి ఖరీదైన పరీక్షలను పూర్తి ఉచితంగా చేశారు. పరీక్షల అనంతరం బాధితులకు అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి, జంపాల ఫౌండేషన్ ప్రతినిధి జంపాల శ్రీనివాస్, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అలాగే ట్రస్టు ప్రతినిధులు చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్, హైమావతి, శ్రీనివాసరావు, అనిల్ మరియు



గ్రామ ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. మారుమూల గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం

### – మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పువ్వుల మాలలు అలంకరించి, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాధవరెడ్డి సామాజిక, రాజకీయ కృషి, ప్రజల పట్ల చూపిన ప్రేమ, సేవలను గుర్తుచేసి, ఆయన అందించిన మార్గదర్శకత తరం తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ బత్క లింగస్వామి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, కందాడి భూపాల్ రెడ్డి, కొమిరెల్లి నర్సింహారెడ్డి, గుండు మధు, ముత్యాల మహిపాల్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, నోముల మాధవరెడ్డి, గునిగంటి మల్లేష్ గౌడ్, సామల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, మార్చి7(ప్రజా జ్యోతి)

హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు ఆయా పాత్రలో చక్కగా రాణించారు ముఖ్యమంత్రిగా నితిన్ రాజ్ జిల్లా కలెక్టర్ గా శ్రావ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ధనుష్ శ్రీ బృందా లు వ్యవహరించారు. వారు ఆయా పాత్రలో చక్కగా అభినయించారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనాది శ్రీలత రవీందర్ బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసమే స్వపరిపాల దినోత్సవం నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం:

కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఘనంగా శుభాకాంక్షలు

అంతరిక్షం నుండి రాజకీయాల వరకు మహిళలదే అగ్రస్థానం

వీరవనితల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

మహిళా అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపు

కోదాడ టౌన్, మార్చి 07( ప్రజాజ్యోతి)

మహిళా లోకం ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ఆకాశమే హద్దుగా ఎదిగి అపజయం లేని శక్తిగా ఆవిర్భవించాలని" కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని మహిళలందరికీ ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మహిళా ఎదుగుదల, సామాజిక బాధ్యత మరియు చారిత్రక స్ఫూర్తిపై సుదీర్ఘంగా మాట్లాడారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి చెందాలన్నా, ఒక దేశం పురోగమించాలన్నా అది మహిళలతోనే సాధ్యమని ఆమె నొక్కి చెప్పారు. "నేడు మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా, పాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా తమ సత్తా చాటుతున్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడుతూ సమాజ గమనాన్ని మారుస్తున్నారు" అని కొనియాడారు. సాంకేతిక యుగంలో మగువ అడుగు పెట్టని చోటు లేదని ఆమె ఉటంకించారు. "ఒకప్పుడు చదువుకే పరిమితమైన మహిళలు, నేడు అంతరిక్ష పరిశోధనల్లో సైతం అగ్రగామిగా నిలుస్తున్నారు. ఇది యావత్ మహిళా లోకానికి గర్వకారణం" అని అన్నారు. నిర్ణయాలు తీసుకునే శక్తి, సహనం, పట్టుదల మహిళల సొంతమని, వీటిని ఆయుధాలుగా చేసుకుని ప్రతి మహిళా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చరిత్రలో నిలిచిపోయిన వీరనారుల గురించి ప్రస్తావిస్తూ.. "బ్రిటిష్ వారిపై సింహస్వప్నమై పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం, కాకతీయుల ఖ్యాతిని చాటిన రాణి రుద్రమదేవి పాలనా దక్షత నేటి తరం మహిళలకు దిక్సూచి కావాలి" అని అన్నారు. అలాగే దేశ తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ చూపిన దృఢ సంకల్పం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలన్నారు. ఆనాటి వీరవనితల అడుగుజాడల్లో నడుస్తూ, ఆధునిక సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు.



**అభ్యున్నతికి బాటలు:**

మహిళలు విద్యావంతులైతేనే సమాజం బాగుపడుతుందని, ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగాలని, ఆర్థిక స్వయం సమృద్ధి సాధించినప్పుడే నిజమైన స్వేచ్ఛ సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. వివక్షను పారద్రోలి, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి ఒక్కరూ మహిళా లోకానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కోరారు. మహిళా సాధికారత కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, ఆచరణలో నిజం కావాలని ఆమె ఆకాంక్షించారు.

# విద్యార్థుల గురుతర బాధ్యత... తమదైనశైలి లో పాఠాలు

### ఘనంగా స్వపరిపాలన వేడుకలు

### ఆకట్టుకున్న చిన్నారుల విద్యాబోధన

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**తుంగతుర్తి, మార్చి 7,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గురుతల బాధ్యత నిర్వర్తించి ఉపాధ్యాయులుగా మారి తోటివారికి తమదైనశైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ప్రధానమంత్రిగా భాష బోయిన శివకుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కటకము హర్ష ధావన్, జిల్లా కలెక్టర్ గా రామన బోయిన సాత్విక, ఎమ్మెల్యేగా పుల్లూరు సాత్విక్, గ్రామ సర్పంచిగా తప్పట్ల కార్తీక్, ఎమ్మార్వో గా గుగ్గులోతు యోగిత, ఎంపీడీవో గా మణికాంత్,డీఈవోగా పులి మైథిలి, ఎంఈఓ గా లక్ష్మి ఐశ్వర్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా సంటి దీక్షిత బాధ్యతలు వ్యవహరించగా, మిగతా విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ పాత్రను అద్భుతంగా పోషించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ నరసమ్మ మాట్లాడుతూ... విద్యార్థులు నిజాయితీ క్రమశిక్షణ బాధ్యత వంటి విలువలను చిన్నప్పటి నుంచి అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల నాయకత్వ లక్షణాలు బాధ్యత భావం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బీవనపల్లి శ్రీనివాస్, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రం, మాలోతు కృష్ణ, రామణ పోయిన మౌనిక, పంజాల మంజుల, గోరోజి రమాదేవి పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ మారోజు పార్వతమ్మ..



**నడిగూడెం, మార్చి 7, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ మారోజు పార్వతమ్మ పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లో నెలకొన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు అందించే పాలు గుడ్లు పౌష్టికాహారం పట్ల ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లక్ష్మి, పిల్లలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా ముగ్గుల పోటీ .



**నడిగూడెం, మార్చి 7, ప్రజా జ్యోతి:**

తెల్లబెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు.గ్రామపంచాయతీ లో పనిచేయు చిరు ఉద్యోగులు అందరికీ శాలువలతో సన్మానం చేయటం జరిగినది. ముగ్గుల పోటీలో విజేతలైన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరోజిని , వైస్ సర్పంచ్ వీరబాబు వార్డ్ మెంబర్లు గ్రామ కార్యదర్శి లక్ష్మి ప్రవల్లిక ఫిల్డ్ అసిస్టెంట్ సుధాకర్, వి ఓ ఎ లాల్ మొహమ్మద్ అంగన్వాడి నాగమణి ఏఎన్ఎం మంగా ఆశా వర్కర్ శైలజ మాజీ సర్పంచ్ వెంకట నరసయ్య మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కు సన్మానం

ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, రెండో వార్డు కౌన్సిలర్ వానరాశి మరియమ్మ, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ పస్తాం ఆంజనేయులు, 12వ వార్డు కౌన్సిలర్ నీరజ లను శనివారం ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబీసీ మెంబర్ ఎగిడి శ్రీశైలం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధులు తదితరులు పాల్గొన్నారు



# బ్రిడ్జికి అనుసంధానంగా రోడ్డు సౌకర్యర్యం ఏర్పాటు చేయాలి

### పారిశుధ్యం మెరుగుపర్చాలి

### - మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ



**మిర్యాలగూడ,మార్చి 07, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడపట్టణంలోని 43వ,వార్డు పరిధిలో గల బ్రిడ్జికి అనుసంధానం గా రోడ్డు సౌకర్యంకల్పిం చడంతోపాటు వార్డులో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని 43వ వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ తో కలిసి చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమంలో భాగంగా విస్తృత పర్యటనచేశారు. సీతారాంపురం 43వ, వార్డు నుంచి బంగారుగడ్డ వార్డులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కౌన్సిలర్ షబానా అయుబ్ కోరగా స్పందించిన చైర్ పర్సన్ త్వరితగతిన రోడ్డు సౌకర్యం కల్పించాల న్నారు. దీని వలన రెండు వార్డుల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అన్ని వీధులు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో ప్రధానంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు.వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సుధా బాలకృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా పారిశుధ్యం మెరుగుపరిచే విధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మురికి కాలువలు వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. వార్డు ప్రజలతో పెన్షన్,ఉచిత కరెంటు అందుతుందా,సన్న బియ్యం తీసుకుంటు న్నారా అని అడిగి ఆరా తీశారు.సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు.ఏ సమస్య వచ్చినాకౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సుమారు రెండు గంటల పాటు వార్డులో కలియ తిరిగారు ఈ కార్యక్రమంలో 42వ, వార్డు కౌన్సిలర్ చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, మున్సిపల్ అధికారులు నవీన్, వెంకటరమణ, వార్డు ఆఫీసర్ ఎల్లయ్య, స్థానికులు రియాజ్, అవేజ్, నిసార్ పాషా, విజయ్,మన్సూర్, స్వామి, శ్రీను, హాసన్, జంగయ్య, రాము, తదితరులు ఉన్నారు.



# పదవ తరగతిలో ప్రతిభ చూపితే రూ. 5 వేల బహుమతి

## కాపుగల్లు జడ్పీహెచ్ఎస్‌లో కెరీర్ గైడెన్స్ సదస్సు

## రిటైర్డ్ ఎంఈఓ ముత్తవరపు రామారావు వెల్లడి




కోదాడ రూరల్. మార్చి 7 ( ప్రజాజ్యోతి): ఏకాగ్రత, సమయపాలన, సరైన ప్రణాళికతో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమైతే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని రిటైర్డ్ ఎంఈఓ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు విద్యార్థులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని కాపుగల్లు పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే స్ఫూర్తినిచ్చే మేధావుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఓటమిని గెలుపుకు పునాదిగా భావించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకుండా పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు గాను, పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి తన వ్యక్తిగత తరపున రూ. 5,000 నగదు బహుమతి అందజేస్తానని ఆయన ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాము మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో నూతన విద్యుత్ లైన్ పనులు ప్రారంభం



ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో కొల్లూర్ సబ్ స్టేషన్ నుండి టంగుటూరు గ్రామానికి నూతన విద్యుత్ లైన్ పనులని గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో లోవోల్టేజ్, ఓవర్ లోడు సమస్య వలన గ్రామ ప్రజలు మరియు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇట్టి విషయమై పరిష్కారం కొరకు ఆలేరు ఎమ్మెల్యే గారిని, విద్యుత్ శాఖ అధికారులని సంప్రదించగా తక్షణమే స్పందించి సుమారుగా 26 లక్షల రూపాయలతో నూతన ఫీడర్ మంజూరు చేశారని రాబోయే నెలరోజుల వ్యవధిలో ఈ పనులు పూర్తి అయ్యి రైతుల ఓవర్ లోడు సమస్య తీరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, విద్యుత్ శాఖ లైన్ మెన్, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, వివిధ పార్టీల నాయకులు ఎలగందుల వెంకటేశ్వర్లు, కల్లెపు రమేష్, నీలం రామన్న, . జాఫర్, బండి శ్రీనివాస్, జన్నే బిక్షపతి, పూజారి కుమార్, వడ్డేపల్లి కిషన్, దాసి శంకర్, ఎలగందుల రాములు, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీహరి, కూరాకుల మల్లికార్జున్, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సీపీఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడమైనది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభం లో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఎన్నికల కోడ్ పేరు చెప్పి కాలయాపన చేసి ఎన్నికల కోడ్ ముగిసిన ఇంత వరకు ఇవ్వకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మహిళకు ఇస్తామన్న 2500 రూపాయలు ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా నూతన పింఛనులు మంజూరు చేయడం లేదని, అర్హులైన పేద ప్రజలకు పింఛను మంజూరు చేయాలని, రానున్న వేసవి కాలంలో గ్రామాలలో మంచి నీటి కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు . అలాగే గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను అధ్యయనం చేస్తూ మార్చి 8 నుండి మార్చి 31 వరకు ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మండల కార్యదర్శి సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌల్, నల్ల మాస తులసయ్య , పిక్క గణేష్, శంకర్ రావణ్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి శనివారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా యశస్విత, జిల్లా పరిషత్ చైర్మన్ గా వరుణ్, జిల్లా కలెక్టర్గా నికిత, జిల్లా విద్యాశాఖ అధికారిగా భాను శ్రీ, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్పర్సన్ మమత, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీల హామీలు అమలు చేయాలని ఉద్యమం

ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆ సమితి నాయకులతో కలిసి శనివారం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.ఎస్సీల సంక్షేమ పథకాల అమలుకోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఇంద్రా పార్క్ వద్ద భారీ నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## 10 జీపీఏ సాధించే విద్యార్థులకు 10వేల నగదు బహుమతి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి)

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నరేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ కుమార్,చైర్ పర్సన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాలను తిరిగి ప్రారంభించామన్నారు. పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదంటూ ఏమి లేదన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.సెమిస్టర్ పరీక్షల్లో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు



బహుమతిని అందజేస్తామన్నారు.యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ ఉపయోగించుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలి

## దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆవిష్కార్ రోబో ఫెస్ట్-2026" నిర్వహణ.



దేవరకొండ, మార్చి 07(ప్రజా జ్యోతి ) శనివారం స్థానిక దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు రోబోటిక్స్,సైన్స్ నాలెడ్జ్ అవగాహన ఈవెంట్ "కెటిఎస్ ఆవిష్కార్ రోబో ఫెస్ట్-2026" కార్యక్రమాన్నిఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేసిన డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ వెంకట్ రెడ్డి మరియు గౌరవ అతిథిగా విచ్చేసిన కృష్ణవేణి




టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రఘువీరా చారి ,రోబోటిక్స్ వ్యవహార కర్త శర్మ,జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.పి శ్రీనివాసరావు గ మాట్లాడుతూ "నేడు అత్యంత అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో ఒకటిగా ఉన్న రోబోటిక్స్ పిల్లలు తమ జీవితంలో ప్రారంభ దశలోనే నేర్చుకున్నట్లయితే వారికి ప్రయోజనం చేకూరుతుందని, రోబోటిక్స్ వల్ల పిల్లల్లో ఊహ, ఏకాగ్రత, శ్రద్ధ మరియు పరిశీలన నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు.సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ "ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందిందని,స్కిల్ డెవలప్మెంట్ సామర్థ్యం ఉన్నవారే ఉపాధి పొందుతున్నారని,టెక్నాలజీ ఉపయోగించుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి గారు ప్రిన్సిపల్ నవీన్ గౌడ్ , వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాలడుగు పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు -- 22 మంది మహిళలకు ఘన సన్మానం

**మోత్కూరు మార్చి 7 (ప్రజాజ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కేంద్రంలోని పాలడుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాలడుగు గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏఎపీసీ చైర్మన్ శ్రీమతి మిడిదొడ్డి శైలజ మాట్లాడుతూ దేశ పురోభివృద్ధిలో మహిళల పాత్ర అమోఘమని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావడం ద్వారా కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. అలాగే మహిళలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామంలోని విద్య, వైద్య, పరిపాలన మరియు సామాజిక సేవా రంగాల్లో సేవలందిస్తున్న 22 మంది మహిళలను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రణాళిక అమలులో భాగంగా స్థానిక సర్పంచ్ అంతటి భగవంతు, ఎంపీవో జనార్దన్ రెడ్డి, చైర్మన్ శైలజ, ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం కలిసి పాఠశాల మైదానాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థినులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోత్కూరులో ప్రతిజ్ఞ -- వార్డు 7లో ర్యాలీ

**మోత్కూరు మార్చి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలోని 7వ వార్డులో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న, మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, వార్డు కౌన్సిలర్ గనగాని శైలజ, కార్యాలయ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ గడ్డం స్వప్న మరియు వార్డు కౌన్సిలర్ గనగాని శైలజ మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్యానికి సంబంధించిన సమస్యలు ఉంటే వాటిని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాంటి సమస్యలను 99 రోజుల ప్రణాళికలో భాగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి

**నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి):**

ప్రతి ఏటా మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి ప్రజాజ్యోతి శీర్షిక తో మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది కేవలం పండుగ మాత్రమే కాదు, మహిళల పోరాటాలను గుర్తించి, వారి విజయాలను వేడుక చేసుకుంటూ, లింగ సమానత్వం కోసం ప్రతిజ్ఞ చేసే ఒక మహోజ్వల సందర్భం అన్నారు. మనం మహిళలకు సమాన అవకాశాలు, విద్య, గౌరవం, మద్దతును ఇచ్చినప్పుడు, ప్రతిఫలంగా సమాజం మొత్తం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధిని పొందుతుంది. మహిళల హక్కులు కేవలం కాగితాల మీద ఉండటమే కాకుండా, అవి ఆచరణలోకి రావాలని, వారికి వేగంగా న్యాయం అందాలని అన్నారు. నేటి భారతదేశంలో మహిళా శక్తి నేడు దేశంలో మహిళలు ఆకాశమే హద్దుగా రాణిస్తున్నారు. రాజకీయాల్లో, రక్షణ రంగంలో క్రీడల్లో మన మహిళా మణులు అగ్రగామిగా నిలుస్తున్నారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ, ఇంకా సమాజంలో మహిళలపై వివక్ష, భద్రతాపరమైన ఆందోళనలు పూర్తిగా తొలిగిపోలేదు. మహిళా దినోత్సవం రోజున కేవలం శు



భాకాంక్షలు చెప్పి వదిలేయకుండా, నిత్య జీవితంలో ఈ క్రింది మార్పులు తీసుకురావాలి ఇంట్లో ఉన్న మహిళల శ్రమను గుర్తించి, వారికి పనుల్లో తోడుగా ఉండటం, ఆడపిల్లల చదువుకు, వారి కలలకు అడ్డుపడకుండా ప్రోత్సహించడం ,మహిళలు బయటకు వెళ్ళినప్పుడు సురక్షితమైన వాతావరణం ఉండేలా బాధ్యతగా వ్యవహరించడం, స్త్రీ లేనిదే సృష్టి లేదు మహిళ సాధికారత సాధించినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, మన చుట్టూ ఉన్న మహిళలందరికీ గౌరవాన్ని, తోడ్పాటును అందిస్తామని ప్రతిన చేద్దాం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హంతకులను అరెస్ట్ కోరితే ఉద్యమకారులను అరెస్టులు చేస్తారా..

## -రజక, కెవిపిఎస్, సిఐటియు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో రస్తారోకో

**నార్కట్ పల్లి, మార్చి 7( ప్రజా జ్యోతి ):**

నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను చంపిన హంతకులను అరెస్ట్ చేయాలని నార్కెట్ పల్లి బస్టాండ్ చౌరస్తాలో రజక సంఘం, కెవిపిఎస్, సిఐటియు,గీత సంఘం ఆధ్వర్యంలో రస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ రజక,దళిత బాధితులకు న్యాయంచేయకుండా హంతకులకు రక్షణ కల్పించడం సిగ్గుచేటని న్యాయం చేయాలని, అగ్రకుల పెత్తందారులని అరెస్టు చేయాలని నిందితులపై హత్య కేసు, అట్రాసిటీ కేసు, నమోదు చేయాలని కేసును తప్పుదారి పట్టిస్తున్న



పోలీసులను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు,సెక్రటేరియట్ ముట్టడి చేస్తున్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎక్కినట్టుగా వ్యవహరిస్తుందని, కళ్ళు లేని కబోదిలా ఉంటుందని విమర్శించారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో స్పందించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున రజక,దళిత, సామాజిక సంఘాలు ఉద్యమాలను పెద్ద ఎత్తున ఉధృతం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి,గీత సంఘం నాయకులు కొప్పు శ్రవణ్,రజక నాయకులు ఆమనగంటి ఐలయ్య, ఆమనగంటి నరేష్, మంద గిరి, లింగస్వామి,వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ -- విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం

**మోత్కూరు మార్చి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డో ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కరాటే గ్రాండ్ మాస్టర్ పి. బాలరాజు హాజరై బెల్ట్ గ్రేడింగ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అనంతరం సర్టిఫికెట్లు మరియు బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ పి. బాలరాజు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ, ధైర్యం మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిల తల్లిదండ్రులు తమ పిల్లలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కరాటేలో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ యాదమ్మ మాట్లాడుతూ కరాటే ద్వారా విద్యార్థులు ఆత్మరక్షణ నేర్చుకుని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి



సహకరించిన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బెల్ట్‌లు సాధించిన విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ బాలరాజు, సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, పీఈటీ జ్ఞానసుందరి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఇన్స్ట్రక్టర్ ఎన్. సాక్షి, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**సంఘమిత్ర సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సంపత్**

**ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఉచిత మేఘ వైద్య శిబిరం స్థానిక పోచమ్మ గుడి దగ్గర సంఘమిత్ర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎనిమిదో వార్డు బిజెపి కౌన్సిలర్ బుట్ట సంపత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కంటి పరీక్షలు చిన్నపిల్లలకు మహిళలకు వైద్య సేవలు అందించారు. బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ ప్రజలకు సొంత ఊరికి సేవ చేయాలనే సంకల్పంతోటి సంఘమిత్ర సేవా సమితి ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు



ఇంకా ఎన్నో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, బొట్ల చాణిక్య వారి వైద్య బృందం నరేష్ ,రీనా ,వసుంధర, ప్రవీణ ,శ్రావణ్ ,శ్రీరెడ్డి ,ధృవిత , మున్సిపల్ కౌన్సిలర్లు మౌనిక, సంపత్, నీరజ ,సంపత్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శంకర్, నరేందర్, నవీన్, జలంధర్, విజయ్ ,అభిరామ్, మక్బుద్ ,భాస్కర్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ జీవిత కథకు ప్రతిష్ఠాత్మక గద్దర్ అవార్డు

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)**




తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితంపై భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ రూపొందించిన "యూనిటీ -- ది మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్" డాక్యుమెంటరీకి ప్రతిష్ఠాత్మక తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డు లభించింది. 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో డాక్యుమెంటరీ విభాగంలో ఉత్తమ డాక్యుమెంటరీగా ఇది ఎంపికైంది. చిరందాస్ శ్రీకాంత్ నిర్మించిన ఈ చిత్రాన్ని వినూత్నంగా తెరకెక్కించినందుకు జ్యూరీ సభ్యులు ప్రశంసించారు. ఈ డాక్యుమెంటరీ ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో కూడా



అవార్డులు అందుకుంది. యువ దర్శకుడు విజయ్ కుమార్, నిర్మాత శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేస్తూ, సామాజిక న్యాయం కోసం పోరాడిన బాపూజీ జీవితాన్ని గుర్తించి గౌరవించడం ప్రభుత్వం చేసిన మంచి నిర్ణయమని తెలిపారు. జ్యూరీ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల భద్రతకు చట్టాలపై అవగాహన కీలకం

**- రిటైర్డ్ ఐఏఎస్ డా. పూనం మాలకొండయ్య**

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ డా. పూనం మాలకొండయ్య మాట్లాడుతూ మహిళలు తమ చట్టపరమైన హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా పోలీస్ స్టేషన్ లేదా కోర్టులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, డీన్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రీన్ ఛానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల నేరుగా వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ద్వారా వేతనాలు చెల్లించాలని జారీ చేసిన మెమోను రద్దు చేసి, కార్మికుల ఖాతాల్లోనే వేతనాలు జమ చేయాలని కోరారు. అలాగే బకాయి వేతనాలు వెంటనే చెల్లించడం, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా వంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# దత్తప్పగూడెంలో భాస్కర్ మృతికి నివాళి -- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

మోత్కూర్ మార్చి 7 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం లోనీ దత్తప్పగూడెం గ్రామానికి చెందిన తొంట భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం భాస్కర్ కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ.2,500 ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్, మాజీ రైతు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు దేవసరి రాములు, దేవసరి ఎల్లయ్య, సీనియర్ నాయకులు పనస



రాములు, ఓర్సు బిక్షం, పట్టటి స్వామి, బలిక బిక్షం, తొంట మహేష్, ముక్కెర్ల అశోక్, ముక్కెర్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి "మహిళే మహారాణి"

## - ప్రతి ఒక్కరి జీవితంలో మహిళ పాత్ర ఆమోఘం
## - నేడే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి)

ప్రతి ఇంటిలో మహిళలు కేవలం కుటుంబం నిర్వహణకే పరిమితం కారు. వారు ఆ కుటుంబానికి హృదయం, జీవితానికి దిశ, మరియు సమాజానికి వెలుగు. ప్రతి రోజు వారి త్యాగం, శ్రమ, ప్రేమ, సహనం, మరియు పట్టుదల కేవలం కుటుంబాన్ని స్థిరపరచడం మాత్రమే కాక, సమాజానికి ఒక ఆదర్శాన్ని ఇవ్వడం కూడా.

ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళల సమర్థత, సాధన, నాయకత్వం, మరియు సమాజంలో వారి కీర్తిని గుర్తించడం ముఖ్య ఉద్దేశ్యం. మహిళలు ఉన్న ప్రతి ఇంటి వాతావరణం సానుకూలంగా, సౌభాగ్యవంతంగా ఉంటుంది. వారు పిల్లల పాఠశాల, కుటుంబ ఆర్థిక వ్యవస్థ, సాంఘిక సేవ, మరియు సామాజిక సంబంధాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

మహిళల సామాజిక, రాజకీయ, మరియు ఆర్థిక సాధన మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభతో సమాజాన్ని మార్చేస్తున్నారు. వారు:

రాజకీయ నాయకత్వం:
గ్రామ, పట్టణ, రాష్ట్ర స్థాయిలలో నిర్ణయాలు తీసుకోవడం, సమాజాన్ని ముందుకు నడిపించడం.


ఆర్థిక సాధన: స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలు, సామాజిక వ్యాపారాలు మొదలగునవి ద్వారా కుటుంబం మరియు సమాజానికి ఆదాయం మరియు అవకాశాలు కల్పించడం.

విద్యా మరియు శిక్షణ: పిల్లలు మరియు యువతరానికి స్ఫూర్తిగా నిలవడం, విద్యను ప్రోత్సహించడం.

సామాజిక సేవ: సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో నాయకత్వం, సహకారం, మరియు మార్గదర్శకత అందించడం.

ప్రతిరోజూ చూపే ధైర్యం మరియు త్యాగం:
ప్రతి మహిళా జీవితంలో అనేక సవాళ్లు ఎదుర్కొంటుంది. కానీ ధైర్యం, పట్టుదల మరియు సంకల్పం ద్వారా ఈ సవాళ్లను అధిగమించడం, కుటుంబాన్ని నిలబెట్టి, సమాజానికి మార్గదర్శనం కావడం, వారి ప్రత్యేకతను మరింత స్పష్టంగా చూపిస్తుంది. ప్రతి ఇంటిలో మహిళలే నిజంగా మహా రాణులు.

ప్రేరణాత్మక ఉదాహరణలు:
భూదాన్ పోచంపల్లి వంటి చిన్న పట్టణాల్లోనూ, మహిళలు రాజకీయ, విద్య, క్రీడలు, కళ, మరియు వ్యాపార రంగాల్లో అసాధారణమైన విజయాలను సాధిస్తున్నారు. యువత మహిళలు తమ ప్రతిభ, సృజనాత్మకత, మరియు ధైర్యం ద్వారా స్ఫూర్తి వలన తమ కుటుంబం మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ప్రతి ఒక్క మహిళకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.




# నిరుపేద కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



ఆలేరు మార్చి 7 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క పరశురాములు అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి సతీమణి కవిత ను పదవ తరగతి క్లాస్మేట్స్ శనివారం పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, జ్యోతి, కళ్యాణి, రేఖ ,అనిత, ప్రశాంతి ,కల్పన ,గౌతమి, ప్రియాంక ,వరలక్ష్మి రోజా, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

హాలియా,మార్చి7(ప్రజా జ్యోతి)

ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాలకులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా రెండవ రోజు శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని వి ఎస్ ఆర్ పాఠశాల విద్యార్థులతో కలిసి 8వ




వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజహర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రాధిక,వి ఎస్ ఆర్ స్కూల్ కరస్పాండెంట్ శివర్ల వెంకటయ్య, హాలియా పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ తన శ్రీనివాస్,షాహిద్ గౌస్,అమీర్ అలీ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావంతో ఇఫ్తార్ విందు నిర్వహించిన మహమ్మద్ సానూర్ బాబా

మోత్కూరు మార్చి 7 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరులో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయూ) అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా నివాసంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్, మోత్కూర్ మండల అధ్యక్షులు చింతల నర్సయ్య, గుండాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిరిపురం దశరథ, బంగారు రోజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాల నుండి వచ్చిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు పరస్పరం సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# యాప్స్, ఆన్లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..!

## - సీడీపీఓ రేఖల మమత





**మిర్యాలగూడ,మార్చి 07,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థిని, విద్యార్థులు యాప్స్, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. ప్రాజెక్టు పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ లోని బకాల్వాడ జడ్పీ హై స్కూల్ లో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో బేటీ బచావో బేటి పడావో (బిబిబిపి) కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ గర్ల్స్, చైల్డ్స్ ఆశం పై పిల్లలకు వ్యాసరచన పోటీలనునిర్వహించారు . పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఆడపిల్లలు ఈ మధ్యకాలంలో మొబైల్ లొ అనేక రకాల యాప్స్ వలన కలిగే నష్టాలను, ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిట ఎన్నో మోసాలకు ఎలా గురవుతున్నది వివరించారు.వారు తమ ప్రాణాలను కూడా చాలిస్తున్నారన్నారు. దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవడం జరుగుతుందన్నారు . ఇలాంటి క్రైమ్స్ కు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలుఅడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకూడదని ఏదైనా అపాయం ఉన్నట్లయితే 100 కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికిచేరవేయాలన్నారు. బాల్యవివాహలను అరికట్టాలని, ఆడపిల్లలకు 18 సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తయ్యేంత వరకు వివాహలుచేయరాదన్నారు.బాల్యవివాహాలకు పాల్పడిన వారికీ చట్టపర శిక్షలకుఅర్హులవుతారన్నారు.ఆడపిల్లల్ని కాపాడు కోవడం మన అందరి బాధ్యత,అలాగేఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికిబాలసదనాలు ఉన్నాయన్నారు. ఆడపిల్లలు వద్దనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రు లలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయాలని అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 181, 1098, 100లకు కాల్ చేసి తెలపాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి తెలిపారు. పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలుచేసుకోకూడదని ,అందరూ చదువు కొనేల చూడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ నజీమ బేగం మహమ్మద్, హెడ్ మాస్టర్ కరుణాకర్ రెడ్డి, టీచర్స్ మాధవి, పద్మావతి, శ్రీదేవి, గిరిజ, భాను, స్వాతి, ఉదయ కుమారి, అనిత, స్కూల్ స్టాఫ్అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, షబానా స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హైస్కూల్ లో చేపట్టిన పరిసరాల పరిశుభ్రత



**మిర్యాలగూడ,మార్చి 07,( ప్రజాజ్యోతి ):**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల మూత్రశాలలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరూ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంవి జయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , మండల విద్యాశాఖ అధికారి డి.ధర్మా నాయక్, ఉపాధ్యాయులు కుర్ర కృష్ణకాంత్, తావూరియా, అనిత జ్యోతి, అశ్విని, స్వామి, జంగయ్య జానయ్య, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మహిళా విద్యతోనే సమాజానికి మేలు**

**యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి**

**న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం**

**యాదగిరిగుట్ట,మార్చి 07 (ప్రజా జ్యోతి):**

మహిళా విద్యతోనే సమాజానికి మేలు జరుగుతుందని యాదగిరిగుట్ట జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి దేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యాదగిరిగుట్ట కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. ముఖ్యంగా భారతదేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వంటి వారు దేశాన్ని శక్తివంతంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. చట్టసభలు, సైనిక మరియు న్యాయ వ్యవస్థల్లో మహిళలకు సమాన వాటా లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదగాని శ్రీహరి, ఉపాధ్యక్షుడు పెంట రమేష్, జనరల్ సెకరేటరి ఐరే ని కృష్ణ,సీనియర్ న్యాయవాది




మొగుల్లా రాజి రెడ్డి, జిపి. డప్పు వీరాస్వామి. యాదగిరిగుట్ట పి హెచ్ సి వైద్య అధికారి పావని,మహిళా న్యాయవాదులు బి. రేణుక, ఎస్. సంతోష, బి. నవిత, కోర్టు సిబ్బంది. మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నరు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జడ్జి చండిశ్వర్ దేవి ని, కోర్టు మహిళా సిబ్బంది ని. మహిళా న్యాయవాదులను శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమం సూపండెంట్ ఆదినారాయణ, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ, మార్చి 07,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులో శనివారం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేని అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు. ఆళ్లగడప గ్రామానికి చెందిన పాతకోటి వెంకన్న ఎలాంటి అనుమతులు లేకుండా మూసీ నది నుండి ఇసుక తరలిస్తుండగా



పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డిఎస్పి కే రాజశేఖర్ రాజు మాట్లాడుతూ శుక్రవారం వేములపల్లి పోలీస్ స్టేషన్లో ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని, కేసు నమోదు చేసినప్పటికీ ఒక పత్రిక లో ( ప్రజా జ్యోతి కాదు ) కేసు నమోదు చేయకుండా వదిలిపెట్టారంటూ తప్పుడు వార్త రాశారని, అది కరెక్ట్ కాదని అన్నారు. 2026 సంవత్సరంలో ఇప్పటివరకు 17 ఇసుక ట్రాక్టర్లు, పది మట్టి టిప్పర్లు, రెండు మట్టి ట్రాక్టర్లు, వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ఇసుక ట్రాక్టర్లు, నాలుగు మట్టి ట్రిప్పర్ల పైన కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక మట్టి అక్రమ రవాణాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట రూరల్ సిఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# కుక్కలు పట్టుకు పోతున్నరు.... మరి కోతులు ఎప్పుడో ?

రాజాపేట, మార్చి 7 (ప్రజా జ్యోతి ) గ్రామాలలో కుక్కల బెడద కోతుల సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నది. దారి వెంట వేగంగా పరిగెత్తుతున్న కుక్కలతో వాహనదారులు పలువురు నిత్యం కిందపడుతూ ప్రమాదానికి గురవుతున్నారు. గమనించిన గ్రామస్తులు గ్రామపంచాయతీ గ్రామసభలలో సమస్యను పాలకవర్గానికి తెలపడంతో కుక్కలను పట్టుకెళ్ళి వేరే దగ్గర విడిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం ఉదయం రాజపేట లో కుక్కలను పట్టుకెళ్ళి వాహనంలో తరలించారు. పెంపుడు కుక్కలు ఉంటే వాటిని ఇంటిలోనే సురక్షితంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. మరి కోతులను ఎప్పుడు పట్టుకెళ్తారో ఆ సమస్య కూడా తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**వేములవాడపల్లి మార్చి 7(ప్రజా జ్యోతి) :**

వేములవాడపల్లి మండలం రావులపెంట జెడ్పిహెచ్ఎస్ నందు సిడిపిఓ ఆదేశానుసారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమము నిర్వహించి పిల్లలకు సూపర్వైజర్ పరిమి రజని సర్పంచ్ చంద్రయ్య మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ బాల్య వివాహం జరగరాదని జరిగిన అందుకు తల్లిదండ్రులకు జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందని పిల్లలు బాగా చదువుకోవాలని మానసికంగా శారీరకంగా ఎదిగిన తర్వాత 18 సంవత్సరాలు, అమ్మాయికి 21 సంవత్సరాల అబ్బాయికి నిండిన తరువాత పెళ్లిళ్లు చేసుకోవాలని ముందు చేసినట్లయితే 1098కు మరియు 100 కు కాల్ చేసి తెలియపరచగలరని పిల్లలకు తెలియజేయడం జరిగింది. తదుపరి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై పిల్లలు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. గెలుపొందిన పిల్లలకు నలుగురికి బహుమతులు సర్పంచ్ చంద్రయ్య ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని, సర్పంచ్ చందన బోయిన చంద్రయ్య , పల్ల గోవర్ధన్ , ఇన్చార్జి హెచ్ఎం అమరేందర్ రెడ్డి ,స్కూల్ టీచర్లు నిర్మల, వసుంధర ,అంగన్వాడీ టీచర్స్ శారద, వెంకటరమణ, బాల బాలికలు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్దే దేశాభివృద్ధికి నాంది:

## బిసి నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట మార్చి 7 (ప్రజా జ్యోతి )మహిళ అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కే.నాగవేణి తో పాటు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరశీ జరిగింది. ఈ సందర్భంగా బీసీ నేత మాట్లాడుతూ స్త్రీ జాతి ఉద్ధరణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా వాటి అమలులో కొంత అలసత్వం కొనసాగడం తగదన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం ప్రభుత్వాలతోపాటు పౌర సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. స్త్రీలపై దోపిడి, పీడన, అణిచివేత,వివక్షత లేని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్




డి ఏ అడిషనల్ పిడి సురేష్, తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీ ఓ కిషన్, ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఇంజ మహేష్, మహిళ ఉద్యోగులు కే .సురేఖ, కే. సరస్వతి, వి. ఉపేంద్ర, జి .కవిత, వరిమడ్ల ఉపేంద్ర, ఉమ, మంగమ్మ, కార్యాలయ ఉద్యోగులు విజయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ

## చల్లని త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ మార్చి 7 (ప్రజా జ్యోతి)**



వేసవి కాలంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో



ఉంచుకొని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు నల్లగొండలోని పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు స్వయంగా మట్టి కుండలలోని చల్లని తాగునీటిని ప్రజలకు అందించారు. ఎండాకాలంలో రహదారులపై ప్రయాణించే ప్రజలు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు మరియు పాదచారులు తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడకుండా వారికి చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉన్నందున తరచుగా నీరు తాగడం, అవసరమైతే నీడలో విశ్రాంతి తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రజల సేవే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన పేర్కొన్నారు. పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా రోజంతా ప్రయాణికులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా మట్టి కుండలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నిర్వహణ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏర్.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐలు సంతోష్, శ్రీను,ఆర్.ఎస్ఐ నాగరాజు,హెడ్ కానిస్టేబుల్ నాగరాజు,పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గోదావరి జలాల తో మా చెరువు నింపి రైతులను ఆదుకోండి సారు.... సర్పంచుల వేడుకోలు

**రాజాపేట, మర్చి 7(ప్రజా జ్యోతి**

)వేసవి తొలి దశలోనే బోరు బావులు ఎండిపోతున్నాయని గోదావరి జలాల తో మా చెరువు నింపి రైతులను ఆదుకోండి సారు అంటూ మండలంలోని సర్పంచులు వేడుకుంటున్నారు. శనివారం రాజపేట మండలం పాముకుంట రెవిన్యూ పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు, మల్లెగూడెం గ్రామల సర్పంచ్లు రైతులు అఖిలపక్షం ఆద్వర్యం లో 60 మంది రైతులతో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.రాజపేట మండలంలో ప్రతి వేసవి కాలంలో పంట పొలాలు ఎండి పోతున్నాయని, ఈ ఏడు కాలం అయి చెరువు నిండినవీ కదా అని నారు పోసి నాటు వేశాం ఎకరానికి పెట్టుబడి 25000/ఖర్చు వస్తుంది కానీ ఫిబ్రవరి నెల 2వారం లో నుండి చెరువు ఎండి నీళ్లు లేకా పంటలు ఎండిపోతున్నాయని



అన్నారు. 15 ప్యాకేజీ కింద జగదేవ్పూర్ నుండి మొల్ల చెరువు వరకు కాలువ ద్వారా త్వరగా చెరువులు నింపాలని వినతి పత్రం ఇచ్చారు. విషయంపై విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి పనులు మొదలు పెడతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాముకుంట సర్పంచ్ రంగ నరేష్,పుట్టగూడెం సర్పంచ్ రాంజీ నాయక్,కొన్రెడ్డిచేరువు ఉప్పరి నరేష్, మొల్లగూడెం సర్పంచ్ జన్నెపల్లి బాల్ రాజ్ రెడ్డి, ఛావీజ డైరెక్టర్ విట్టల్ నాయక్ ,లచ్చా నాయక్, ఉప సర్పంచ్ రాజు, దేవుల నాయక్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్ ,మాజీ సర్పంచ్ వీర స్వామి, సాయిలు,మాన్య నాయక్, నరసింహ నాయక్, భూక్యా భంగి నాయక్, చందు నాయక్, పాండు గౌడ్, పెద్దులు, కుమార్ నాయక్, జయరాములు, కర్రె శేఖర్, సంతోష్,గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే నర్సింలు, తోకల రవి,ఉప్పరి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

# వాహనాల వేలం పాట లో ఎక్సైజ్ శాఖకు 4,02,380 రూపాయల ఆదాయం



**తుంగతుర్తి, మార్చ్ 7, (ప్రజా జ్యోతి):**

ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలకు తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేలం పాటలో ఎక్సైజ్ శాఖకు 4 లక్షల 2 వేల380 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. ఇట్టి వేలం పాటలో వాహనాల ఎంవీ ఐ అధికారి ఒక లక్ష 84 వేల 500 రూపాయలు నిర్ధారించగా వేలం పాట ధర 3 లక్షల 41 వేలు జీఎస్టీ61 వేల 380 రూపాయలు కలుపుకొని మొత్తంగా నాలుగు లక్షల 2 వేల 380 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ వేలం పాటలో 15 ద్విచక్ర వాహనాలు ఒక మినీ డీసీఎం ను వేలంపాటలో ఉంచినట్లు తెలిపారు. ఈ వేలం పాటలో ఉంచిన 15 ద్విచక్ర వాహనాలతో పాటు ఇక మినీ డీసీఎం కూడా వేలంపాటలో ఆసక్తిదారులు పాట పాడి వాహనాలను పొందారని అన్నారు. వేలం పాట కు నిర్వహించే వాహనాలు చూపెట్టిన ధరలో బహిరంగ వేలం ద్వారా పాట నిర్వహించామని తెలిపారు. వాహనాలు వేలంపాటలో కొనాలని ఆసక్తిదారుల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ వేలం పాటలో కే స్టీవెన్సన్, ఎక్సైజ్ సీఐ డిటిఎఫ్ సూర్యాపేట, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లు డి, మూర్తి, ఎం జయ ప్రకాష్, తో పాటు సిబ్బంది రామ్మూర్తి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి పనుల్లో భాగంగా పారిశుద్ధ్య పనులు

**మఠంపల్లి మార్చి 7 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నిర్వహణ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా వందరోజుల కార్యచరణను రూపొందించడం జరిగింది. 6.3.2026 నుండి 15.03.2026 వరకు స్పెషల్ డ్రైవ్ ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామంలో క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలలో తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు గ్రామపంచాయతీ ప్రాంతంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమాన్ని ఇందులో భాగంగా ప్రజల వద్దకే పాలన అనే నినాదాన్ని నిజం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఈరోజు గ్రామంలో వివిధ వార్డులలో తిరుగుతూ అక్కడ గల పారిశుద్ధ్య పనులు మరే ఇతర సమస్యలు ఉన్న వాటి నిర్మూలన కొరకు కృషిచేసి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.




# వాగులు లేని సగం కంటే ఎక్కువ గ్రామాలకు ఇసుక ఎట్లా ......

**నిర్మాణాలు, అభివృద్ధి పనులు నిలిచి పోవాల్సిందేనా .......**

**వాగులున్న గ్రామాల తీర్మానాల పట్ల అయోమయం.......**

రాజాపేట, మార్చి 7 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలంలో వాగులున్న పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలు ఇసుక రవాణాపై నిషేధిత తీర్మానాలు చేయడంతో వాగులు లేని గ్రామాల లో అభివృద్ధి, నిర్మాణం పనులకు ఆటంకాలు మొదలయ్యాయి. మండలంలో 11 గ్రామాల పరిధిలో వాగులు ఉండగా 14 గ్రామాలకు వాగులు లేవు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం గ్రామసభల్లో ఇసుక రవాణా పై తీర్మానాలు చేశారు. కేవలం తమ గ్రామాలకు మాత్రమే ఇసుక రవాణా చేసుకోవాలని ఇతర గ్రామాలకు ఎలాంటి అనుమతులు ఉండవని నిర్ణయించారు. అట్టి తీర్మానాలను సంబంధిత అధికారులకు అందజేశారు. దీంతో ఇసుక వాగులు లేని 14 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణాలకు అడ్డంకి మొదలైంది. దీంతో ఇసుక అనుమతి కోసం 14 గ్రామపంచాయతీలలోని ప్రజలు రెవెన్యూ కార్యాలయంకు వచ్చి నిరాశతో వెను తిరుగుతున్నారు. పరిస్థితి విషమించక ముందే, దొంగ దారిలో ఇసుక రవాణా కు అవకాశం కల్పించకుండా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని వాగులు లేని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి ఎజిపి కిషన్ నాయక్



**మఠంపల్లి మార్చి 07 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పాత దొనబండతండా గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హోమ్, పోలీస్ సర్వీస్ తెలంగాణ హైకోర్టు భూక్యా కిషన్ నాయక్ తెలిపారు. శనివారం వర్ధపురం, అల్లీపురం, భీల్యానాయక్ తండా లోని హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు దాదాపుగా 50 మందికి మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అవసరమైన పరీక్షా సామగ్రి ప్యాడ్లు, జ్యామెట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు ప్రధానోపాధ్యాయులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన అనేక మంది ఉన్నత స్థానాలలో ఉన్నారని కష్టపడి చదివితే మీకు కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి పోలీసు సిద్ధం

**99 రోజుల కార్యాచరణలో రక్షణ అంశాల్లో పాల్గొంటాం**

**రోడ్డు భద్రత, పిల్లల మహిళల భద్రత, డ్రగ్స్ నిర్మూలన**

**విద్య, యువత, పర్యావరణం అంశాలపై అవగాహన కల్పిస్తాం**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి):**





రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనటానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వివిధ అంశాల పట్ల ప్రజలను యువతను చైతన్యవంతం చేసి కార్యక్రమంలో విజయవంతంగా ముందుకు వెళ్తామని ఎస్పీ నరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సూచించిన అంశాలకు సంబంధించి రక్షణ పరమైన విధివిధానాలలో పోలీస్ శాఖ పాల్గొంటోందన్నారు. దీనిలో భాగంగా కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్స్ ను పరిష్కరించడం, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ కార్యాచరణ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం చట్టాల అమలు, పిల్లలు మహిళల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, వ్యవసాయం నకిలీ విత్తనాల నిర్మూలన, విద్యా, యువత క్రీడలు, పర్యావరణం మొదలగు అంశాల మీద ప్రజలకు



విస్తృత అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణ కార్యక్రమాల్లో పాల్గొనడానికి పోలీస్ శాఖ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, రోజువారి ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పాల్గొంటారని అన్నారు. ఈ 99 రోజుల ప్రణాళికలో రక్షణ పరమైన అంశాల పట్ల పోలీస్ శాఖ ప్రజలను చైతన్యవంతం చేస్తుందని అన్నారు.

**పోలీస్ కార్యాలయాల పరిసరాలు శుభ్రం చేసిన పోలీస్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్, సర్కిల్, డివిజన్ కార్యాలయాల పరిధిలో పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పోలీస్ పరేడ్ గ్రౌండ్, గార్డెన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు జరిగిన పరిశుభ్రత కార్యక్రమంలో డీఎస్పీ నర్సింహా చారి, ఆర్ఐ జానయ్య, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి):సూర్యాపేట





పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలు సమాజానికి అమూల్యమైనవని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 15 మంది మహిళ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.వారి సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ఉపయోగించే అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంతరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ షఫీ ఉల్లా, మేనేజర్ బుచ్చిబాబు,ఆర్వో కళ్యాణి, టీపీవో సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు సారగండ్ల శ్రీనివాస్, యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, సీఓలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### – మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,మార్చి7(ప్రజాజ్యోతి)**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.శనివారం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా కౌన్సిలర్లు స్వయం సహాయక సంఘాలు మహిళా ఉద్యోగులు మహిళా పాలశుధ్య సిబ్బందిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతి సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ లు నకిరేకంటి అన్నపూర్ణ, చిట్టిప్రోలు శ్రీదేవి,గౌహర్ జబీన్, చేరుపల్లి ముత్యాలు,టిఎంసి పద్మ, స్వయం సహాయక సంఘాల మహిళలు,రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి








### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయా

### గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మార్చి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

2025--26 రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో రబీ ధాన్యం సేకరణ సన్నాహక, శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లాలో రబీలో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచే అవకాశం కల్పించామని, ధాన్యం కొనుగోళ్లు చేసిన 24 గంటల్లో పేమెంట్ చేయాలని, కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, రైతుల చెల్లింపులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడేటప్పుడు అధికారులు సహనంగా, గౌరవంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్లు, కుండల్లో చల్లటి మంచినీరు,నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ధాన్యం వర్షం లేదా ఎండకు దెబ్బతినకుండా టార్పాలిన్లు ఉపయోగించి భద్రపరచాలని చెప్పారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్‌లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫల అధికారి వెంకటేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పౌర సరఫరాల డి ఎం రామ్ పత్ నాయక్, ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, మెట్రాలజి అధికారి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయిః

### బిజెపిరాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి



నిడమానూరు, మార్చి 07(ప్రజాజ్యోతి):యువతకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయిః బిజెపిరాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్,బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి,ఎర్రబెల్లి సర్పంచ్ ఐతగోనిమధు లు అన్నారు.సోమవారం మండలంలోని ఎర్రబెల్లి శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవిల జాతర సందర్భంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎర్రబెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. పోటీలో గెలుపొందిన టీంలకు మొదటి బహుమతి ముప్పారం సర్పంచ్ టీంకు బిజేపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ అందజేశారు.రెండోవ బహుమతి ఎర్రబెల్లి హనుమాన్ యూత్ టీంకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి బహుమతి అందజేశారు.మూడో బహుమతి శివ టీం, నాల్గో బహుమతి ఈగల్ టీం,ఐదో టీం కామారెడ్డి గూడెం,ఆరో బహుమతి అంబేద్కర్ టీం గెలుపొందారు

# ఘనంగా ప్రారంభమైన సాగరమాత మహోత్సవాలు

### భారీగా తరలివస్తున్న భక్తులు

### వైభవంగా జరుగుతున్న సాగరమాత ఉత్సవాలు

**నాగార్జునసాగర్ మార్చి 7 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ సాగరమాత ఆలయంలో మార్చి 7 8 9 తేదీలలో జరిగే సాగరమాత మహోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి సాగర్ మాత గురువులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఆలయ ప్రాంగణం భక్తులతో కోలాహలం నెలకొంది ఆలయం మొత్తం కూడా రంగురంగుల విద్యుత్ దీపాలతోటి సుందరంగా అలంకరించారు ఉదయం నుండి రాత్రి వరకు కూడా మహోత్సవాలలో భాగంగా సాగర్ మాత కు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు,సాగర్ మాత మహోత్సవాలు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు కూడా ఇప్పటికే పూర్తి చేయడం తోటి భక్తులు ప్రార్ధనలో పాల్గొన్నారు, సాగరమాత మహోత్సవాలు సందర్భంగా సాగర్ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువులు గురుశ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ దివ్యబలిపూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఫాదర్ కాకుమాను కిరణ్ సాగర్,సహాయక గురువులు దివ్యబలిపూజ రాజవరపు అనిల్ కుమార్,సహాయక గురువులు పాల్గొన్నారు. జపమాల,స్తుతి ఆరాధన వాక్యపరిచర్య,స్వస్థతా ప్రార్ధనలు, దివ్యబలిపూజ మధ్యాహ్నం భక్తులకు అన్నదాన






కార్యక్రమము నిర్వహించారు అనంతరం వాక్యపరిచర్య,స్వస్థతా ప్రార్ధనలు సాగరమాత కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమములు యోసేపు చరిత్ర బుర్రకథ.నిర్వహించువారు సాగర్ మాత మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని సాగరమాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ తెలిపారు.



# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలి

### రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి

### గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలి

### రైతులకు సంబంధించిన అంశాలు, సంక్షేమ కార్యక్రమాలు, మహిళలు, చిన్నపిల్లల భద్రత, రోడ్డు ప్రమాదాలు తదిత అంశాలపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలి

### నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ మార్చి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుమీద ముఖ్యమైన 10 అంశాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్ పరిష్కారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పెండింగ్ ఫైల్లను సైతం పరిష్కరించాలన్నారు. రైతులకు సంబంధించిన అంశాలు, సంక్షేమ కార్యక్రమాలు, మహిళలు, చిన్నపిల్లల భద్రత, రోడ్డు ప్రమాదాలు తదిత అంశాలపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతినిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని, అలా జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని సోమవారం లోపు రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయనుందని మంత్రి వెల్లడించారు. ఏప్రిల్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని, ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఐటిపాముల గ్రామంలో 50 మంది స్వయం సహాయక మహిళా సంఘ లబ్ధిదారులకు 50 లక్షల రూపాయలను ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్ బీసీ ద్వారా సాగునీటి అందిస్తామని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువల ఎత్తు 436 స్థాయి ఉండేలా చర్యలు తీసుకుంటామని, మూసిని ప్రక్షాళన చేసి తీరుతామని, జిల్లా కలెక్టర్లు నెలలో 15 రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిరంతరం తనిఖీలు, పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాలని, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలను సవ్యంగా అమలు చేసేలా చూడాలని, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని చెప్పారు. ప్రణాళిక అమలుపట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వం




పేద ప్రజల కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇవన్నీ కూడా ప్రజల వద్దకు నేరుగా వెళ్లేలా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆయా షెడ్యూల్ తేదీలవారీగా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు అందరూ బాధ్యతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వాట్సాప్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, అలాగే జిల్లా కలెక్టర్లు సైతం కార్యక్రమాన్ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, ఏ రోజు చేసిన కార్యక్రమాలు ఆ రోజు నివేదిక రూపంలో రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మొదటి అంశమైన పరిశుభ్రత లో భాగంగా గ్రామపంచాయతీలకు గతంలో ఇచ్చిన ట్రాక్టర్లన్నీ సద్వినియోగం అయ్యేలా వినియోగంలోకి తీసుకురావాలని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థులు, టీచర్ల సంఖ్య క్రమబద్ధీకరించాలనిజ్ రైతులకు యూరియా సమస్య లేకుండా సక్రమంగా యూరియా అందేలా చూడాలని, సోలార్ విద్యుత్ పై ప్రజలు, రైతులను చైతన్యం చేయాలని, వేసవిలో విద్యుత్ కొరత రాకుండా సోలార్ విద్యుత్ ఉపయోగపడుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో సరైన ఫలితాలను రావడంతో పాటు ,ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందని తెలిపారు.



# మహిళలకు ఆమె ఆదర్శం ఆమెది దళిత కుటుంబదర్జీ ఆమె వృత్తి

**ముగ్గురు పిల్లలువారికి ఉన్నత చదువులు చెప్పించింది**

**కొడుకు డాక్టర్, కూతుళ్లఇద్దరూఉద్యోగులు**

**కుటుంబాన్ని నిర్వహిస్తూనే రాజకీయాలలో కూడా ఆమె రాణించింది**

**కోదాడ టౌన్,మార్చి 07 (ప్రజా జ్యోతి):**

కోదాడమహిళ జీవితంలో అనేక పాత్రలు పోషిస్తుంది. కుటుంబ నేపథ్యంలో కుమార్తెగా, భార్యగా, తల్లిగా, అమ్మ మ్మగా, నానమ్మగా, సామాజికంగా విద్యార్థినీగా, గృహిణిగా, ఉద్యోగిగా అనేక పాత్ర ల లో జీవిస్తున్న మహిళలలో ఆమె ఒక భాగ స్వామి. సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి, సాధరాణ జీవితం గడపి తన కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకొచ్చింది. కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామానికి చెందిన బంకా కరుణ. మాతంగి జాను, భాగ్యమ్మలకు ఉన్న 8మశీదిసంతానంలో ఏడో కూతురు ఆమె. చిన్నప్పటి నుంచే కష్టపడే మనస్తత్వం ఆమెది. 19 85వ సంవత్సరం తన మేనత్త అగు బంకా వెంకమ్మ కుమారుడు బంక వెంకటరత్నం తో వి వాహం అయ్యింది. అప్పటికే ఆత్తా మామలు చనిపోవడంతో భర్త కు తోడుగా నిలవడానికి తాను మహిళా మండలి నందు కుట్టు మిషన్లో తర్ఫీదు పొంది. దర్జి పని చేస్తూ తన భర్త కష్టా సుఖాలలో పాలు పంచుకునేది ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పిల్లల విద్యా భ్యాసం 10వ తరగతి వరకు సాఫీగానే సాగింది 1990లో తన భర్త కోదాడలో పుస్తకాల వ్యాపారం (బుక్ షాపు)లో నష్టం వాటిల్లి మానసికంగా కుంగిపోయిన సందర్భములో భర్తను తన తల్లి గ్రామం అయిన తమ్మర కు తీసు కెళ్ళి ఆయనకు భరోసా నిలిచి నేనున్నాను అంటూ ఓదార్పునిచ్చింది. కుటుంబ భారా న్ని పిల్లల చదువు కోరకు రోజు 15గంటలు మిషన్ కుడుతూ పండుగలకు, పెళ్ళిళ్లకు రా త్రి అంతా మిషన్పై నిమగ్నమై వచ్చే యాన్ని పిల్లల చదువుల కోసం వెచ్చింది. పెద్దపాప వెంకటరమణకు హైదరాబాద్ నారాయణమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి తదుపరి ఎంటెక్ రాజరాజేశ్వరి కళాశాల కారేపల్లి లో పూర్తిచేసి ప్రస్తుతం సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చే చేస్తూ ప్రస్తుతం పీహెచ్డీ చేస్తున్నది చిన్నమ్మాయి స్రవంతి ప్రభుత్వ ఉద్యోగం సాధించి కాపుగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా సేవలు అందిస్తున్నది చిన్న కుమారుడు వీరేంద్రనాథ్ను మెడిసిన్ పూర్తి చేసుకొని ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కందగట్ల ప్రభుత్వ హాస్పిటల్లో మెడికల్ ఆఫీసర్గా విధులను నిర్వహిస్తున్నాడు ఇది ముగ్గురు చదువుల కోసం ఇద్దరు భార్యాభర్తలు పస్తులు ఉన్న రోజులు కూడా ఎన్నో ఉన్నాయి పిల్లల చదువుల కోసం పరచడం వెతుకులు తింటూ పిల్లల్ని ఉన్నత స్థాయిలో చదువు లు చదివించింది పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చిన తల్లి ఆమె త్యాగం మరువలేనిది కనీస అక్షర జ్ఞానం లేని కరు ణ తన భర్త పుస్తకాల దుకాణంలో ఉం టూ న్యూస్ పేపర్, తదితర చిన్న పుస్తకాలు చదివి కొంత మేర విజ్ఞానాన్ని పొందింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భర్త, పిల్లల స హా కారంతో తమ్మర గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలిగా రెండు పర్యాయములు పోటీ చేసి విజయం సాధిం చింది. ౦ పెద్ద మనమరాలు భవ్య శ్రీ ప్రస్తుతం సివిఆర్ కాలేజీలో బీటెక్ చేస్తున్నది పెద్దమండమడుగు గగన్ తేజ్ ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నాడు రెండవ మనవడు కుషాల్ చరిత్ సిస్టం మా వాడు ఆరో తరగతి చదువుతున్నాడురెండవ మనుమరాలు శ్రీ నారాయణి రెండో తరగతి చదువుతున్నారు మూడవ మనుమడు జస్వంత్ పాఠశాలకు వెళుతున్నాడు చిన్న మనవడు చిన్నవాడు తను ఇద్దరి పిల్ల లతో పాటు కొడలుకు తో కార్డు మనవరాళ్లకు మనవళ్లకు స్వయంగా మంచి మోడల్ లో మంచి బ్లౌజ్లు మంచి మంచి డ్రెస్సులు కుట్టిపెడుతుంది. ఈ కరుణమ్మ.. గ్రామములో ఎంతోమంది ఆడపిల్లలకు కుట్టు మిషన్ నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసింది ఈరోజు నేర్చుకున్న పిల్లలంతా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి మంచిగా జీవిస్తున్నారు పిల్లలందరికీ ఆదర్శంగా నిలిచింది.



# ప్రారంభమైన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర

**-మార్చి 07-10వరకు శ్రీ లింగమంతుల జాతర**

**- జాతరకు ముస్తాబైన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల ఆలయం**

**-ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదవుల రెండోవ పెద్ద జాతర ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర**

**- శ్రీ లింగమంతుల జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు సౌకర్యాలు కల్పన**

**నిడమనూరు,మార్చి 07(ప్రజాజ్యోతి):**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్ పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ మాట్లాడుతు శనివారం మార్చి07న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలవుతుంది. అదే విధంగా ఆదివారం మార్చి 08వతేది రాత్రి 10గంటలకు తల్లిగంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీలింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి 09వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేద్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.







మధ్యాహ్నం 2గంటలకు యలమంచమ్మ బోనాలు, 10వతేదీ మంగళవారం మూడుగంటలకు మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగుస్తుందని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు. -ఐదుగురు అమ్మలకు ప్రత్యేకపూజలు... ఎర్రబెల్లిశ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా గంగాభవాని, చాముండేశ్వరీ దేవి, ఆగుమంచమ్మ, యలమంచమ్మ, పాపమాక కొమరమ్మలకు ఇక్కడ ప్రత్యేక పూజలు జరుపుతారు మార్చి 07శనివారం రాత్రి 8గంటలకు ప్రారంభమై మార్చి 10వరకు శ్రీలింగమంతుల స్వామి జాతర జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

**-లింగమంతుల స్వామి ఆలయం వద్ద విద్యుత్ సరఫరా సమస్య తీర్చిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**

నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో మార్చి 07 నుంచి మార్చి 10వరకు శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల గుట్ట వద్ద లోవోల్టేజీ సమస్య గుర్చి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ,గ్రామసర్పంచ్ ఐతగోనిమధు, ఆలయచైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ లు సమాచారం అందించిన వెంటనే ముమ్మరంగా మరమ్మతులు చేసి విద్యుత్ అధికారులు స్తులు ఏర్పడడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

**-జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు..**

ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు



ఏలాంటి అసౌకర్యాలు గురికాకుండా చూస్తున్నామని ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్,కందూకూరి నవీన్ లు పేర్కొన్నారు. ఈసందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులు, త్రాగునీటి వసతుల కోసం ప్రత్యేకంగా కూల్ క్యాన్ లు,మరుగుదొడ్లు, షెడ్లు ఏర్పాటు చేసినట్టు ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్,పేర్కొన్నారు.

